క్లుప్తంగా

సీడ్ బాల్స్ అందజేత



సీడ్ బాల్స్ అందజేస్తున్న విద్యార్థిని

నల్లగొండ క్రైం: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గుట్టల్లో మొక్కలు పెరిగేందుకు సీడ్ బాల్స్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌కు విద్యార్థిని చొల్లోజు దీక్షిత ఆమె తండ్రి హరీందర్ అందజేశారు. కేతేపల్లి మండలం ఇనుపాముల గుట్టపై సీడ్ బాల్స్‌ను ఎస్పీ విసరడానికి రావాలని కోరినట్లు హరిందర్ తెలిపారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ జరపాలి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ పట్టణంలోని గొల్లగూడెంలో అక్రమంగా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపాలని బాధితురాలు బత్తుల కౌసల్య అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గొల్లగూడెం సర్వే నెం .256లో కేశరాజుపల్లి గ్రామ శివారులో నాలుగు గుంటల భూమిని 2023 నల్లగొండ తహసీల్దారు కార్యాలయంలో ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని తెలిపారు. భూమి పాస్ బుక్కు వచ్చి దానిపై రైతుబంధు డబ్బులు తీసుకుంటున్నానని తెలిపారు. ఆ భూమిని నల్లగొండ పట్టణానికి చెందిన ఎం. అంజయ్య, సత్తయ్య గొల్లగూడలోని ప్రభుత్వ భూమితో పాటు తమ ప్లాట్ ను కూడా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేశామని, చట్టప్రకారం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న బాలనర్సింహగౌడ్

కట్టంగూర్ : మండలకేంద్రానికి చెందిన చిలకమర్రి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సింహగౌడ్ పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, అంతటి శ్రీను, నోముల వెంకటేశ్వర్లు, పాడిచేటి సైదులు, రెడ్డిపల్లి మనోహర్, ఎర్కల మల్లేష్, రవి, విష్ణు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్ : నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతు కారణంగా సోమవారం ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సాయిగణేష్ తెలిపారు. కడపర్తి, చందంపల్లి, నోముల, గొల్లగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మంచినీటి క్యాన్‌ల అందజేత



క్యాన్‌లను అందజేస్తున్న శేపూరి రవీందర్

చిట్యాల: చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ ఆదివారం తొమ్మిదో వార్డులో ఇంటింటికీ మంచినీటి క్యాన్‌లను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కందాటి రమేష్‌రెడ్డి, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి నర్సింహ, ఆగు అశోక్, సాయిరాం పాల్గొన్నారు.

ఎలక్ట్రీషియన్స్ మండల కమిటీ



ఎన్నికైన మండల కమిటీ సభ్యులు

కనగల్: ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ మండల కమిటీని సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్‌వీఎన్ బ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఆదివారం కనగల్ లో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మండలి పరమేష్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా నక్కల విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా మొండికత్తి శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా కొంగల ఉపేందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మదనాచారి, ప్రచార కార్యదర్శిగా అనూష్, కోశాధికారిగా శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సైదులు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాచర్ల దశరథ, శంకర్‌రావు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు

నకిరేకల్ : ఆషాఢ మాసం చివరి ఆదివారం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని శ్రీ కాళికా మాత దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చనలు, గోత్రనామ పూజలుచేశారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, నర్సిరెడ్డి,సాయిరాం పాల్గొన్నారు.

పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- మరిచిన బ్లీచింగ్, ఫాగింగ్
- ఈగలు..దోమలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు



అంతంపేట గ్రామంలో వర్షానికి చిత్తడిగా మారిన రోడ్డు



గట్టుప్పల్: రోడ్డు వెంట మొలకెత్తిన మొక్కలు,గడ్డి

చండూరు(గట్టుప్పల్) : గడిచిన కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్యం మెరుగునకు ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే గట్టుప్పల్ మండలం పరిధిలో ఆయా గ్రామాల్లో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. వర్షాలకు వీధుల్లో గడ్డి మొక్కలు పెరగడం..నీరు నిల్చి దోమలు వృద్ధి చెందుతూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

విష జ్వరాలు ప్రబలుతాయని..

గట్టుప్పల్ మండలం పరిధిలోని అంతంపేట, నామాపురం, తేరటపల్లి, ఖమ్మగూడెం, వెల్మకన్నె, గట్టుప్పల్, సోమరాజుగూడ గ్రామాల్లో ఎక్కడ చూసినా నీరు నిల్చి..గడ్డి మొక్కలు పెరగడంతో దోమలు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుంటున్నాయి. రోజులుగా నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుంది. నీరు నిల్చిన చోట బ్లీచింగ్ చల్లడం ..దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని పల్లె ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చీకట్లో పల్లెలు...

పల్లెల్లో వీధి లైట్ల ఏర్పాటు విస్మరించడంతో రాత్రి సమయాల్లో గ్రామాలు చీకట్లో మగ్గుతున్నాయి. రాత్రి పూట వెలుగులు లేక బయటకు వెళ్లడానికి జనం జంకుతున్నారు. కుక్కలు, పాముల బెడదతో భయాందోళన చెందుతున్నారు. ఆరు నెలలుగా వీధిలైట్లకు మరమ్మతులు చేయించడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వీధిలైట్లు, పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ఫాగింగ్ చేయాలి



పల్లెల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. వర్షాలు పడుతున్న సమయంలో నీరు నిలిచే చోట బ్లీచింగ్, ఫాగింగ్ చేయాలి. అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటే విష జ్వరాలు ప్రబలే ప్రమాదముంది.

– కంచుకంట్ల సుభాస్, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్

చర్యలు తీసుకుంటున్నాం



మండల కేంద్రంలో పిచ్చి గడ్డి మొక్కలను తీసి వేయిస్తున్నాం..వర్షాలు తగ్గుముఖం పట్టగానే దోమల నివారణ మందు పిచికారీ చేయిస్తాం. నీటి నిల్వ దగ్గర బ్లీచింగ్ చేయిస్తాం. వర్షాల కారణంగా వీధిలైట్లు వేయలేకపోయాం. ఎక్కడెక్కడ వీధిలైట్లు అవసరమో అక్కడ ఏర్పాటుకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం.

– రాములు, తహసీల్దారు, గట్టుప్పల్

కోణం ఫౌండేషన్ కృషి అభినందనీయం

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



కోణం ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి

నల్లగొండ రూరల్: సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులను ప్రోత్సహించేందుకు కోణం ఫౌండేషన్ రూపొందించిన కృషి యాప్‌ను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రైతులకు భరోసా నిచ్చేందుకు కృషి యాప్ రైతులకు వెన్నుగా ఉంటుందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి మాతృదేశంపై మమకారంతో కోణం ఫౌండేషన్‌ను స్థాపించి కృతిమ మేధస్సును ఉపయోగిస్తు కృషి పేరుతో రైతులకు అండగా ఉంటున్న సాందీప్ కోణంను అభినందించారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి పౌండేషన్ సీఈవో ఎం.వి.గోనారెడ్డి, కోనం పౌండేషన్ ప్రతినిధి మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల ప్లాన్‌ను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులు సకాలంలో పూర్తి చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం 19వ వార్డు శ్రీనివాస కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, నందీశ్వర కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనుల ప్లాన్‌ను పరిశీలించి మాట్లాడారు. 8 నెలల్లో పట్టణంలోని అన్ని వార్డులోని ప్రతి వీధికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఇవి పూర్తయిన తర్వాత సీసీ రోడ్లు పనులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం పనులు పూర్తి అయిన కాలనీల్లోని ప్రజలు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గోగుల గణేష్‌ను సన్మానించారు.కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోగుల రాములమ్మ, కోమటిరెడ్డి సమీరెడ్డి, యడవల్లి అంజయ్య, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్, సంపత్ నాయుడు, పబ్లిక్ హెల్త్ ఏఈ నాగ ప్రసాద్, చక్రవర్తి, శివ, రంజిత్ నాయుడు, శివాజీ, అశ్విన్ నాయుడు,శివ నాయుడు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గోలి మధుసూదన్ రెడ్డి

నల్లగొండ టూటౌన్: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వానాకాలం సీజన్ ప్రారంభమైన రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేసి రైతులను మోసం చేస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై మండల స్థాయిలో పోరాటం చేయాలన్నారు. సమావేశంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దప్పిలి కోటేశ్వర్ రెడ్డి, సతీష్ రెడ్డి, కట్ట వెంకటరెడ్డి, గుడుగుంట్ల సాయన్న గౌడ్, గుండా నవీన్ రెడ్డి, పాదురు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నర్సింహగౌడ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామ తిరుమలనాథ స్వామి ఆలయ మాజీ చైర్మన్ బాలగోని రాజుగౌడ్ తండ్రి నర్సింహగౌడ్(80) అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. నర్సింహగౌడ్ మృతదేహాన్ని ఆదివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నర్సింహగౌడ్ మృతదేహాన్ని చిట్యాల ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమాలలో మర్రి జలంధర్‌రెడ్డి, పాటి మాదవరెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, పొన్నం లక్ష్మయ్యగౌడ్, నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, లింగయ్య, చంద్రయ్య, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్: గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, డబీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో సర్వేలు నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉందని పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. గురుకుల విద్యార్థుల మరణాలు చూస్తుంటే ఆందోళన కలుగుతుందని, ప్రభుత్వాధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నార అన్నారు. సమస్యలపై సర్వేలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కుర్ర సైదానాయక్, వీరన్న, సంపత్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలులో విఫలం



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు



హాజరైన ఆశా కార్యకర్తలు

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు విమర్శించారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న ధరల అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం 18 వేలకు బడ్జెట్‌లో నిర్ణయించి అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యలపై మంగళవారం నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.మహేశ్వరి, కార్యదర్శి టి.వెంకటమ్మ, పెంజర్ల సైదులు, వసంత, పార్వతమ్మ, పద్మ, కవిత,లలిత, విమల, ఎస్.కె.సలీమ, శ్రీదేవి, పుష్పలత, దనలక్ష్మి, సునిత, నిర్మల, విజయ, శైలజ, జ్యోతి, భాగ్యమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ



చండూరులో ర్యాలీ అనంతరం రాస్తారోకో చేస్తున్న కార్మికులు

చండూరు : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు, పద్మశాలీలు ఆదివారం చండూరులో ర్యాలీ నిర్వహించారు. చేనేత కార్మికులు ముందుగా మార్కండేయ దేవాలయానికి చేరుకొని అక్కడి నుంచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ డిమాండ్లను నెరవేర్చాలని నినాదాలు చేస్తూ చౌరస్తాకు చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ప్రింటెడ్ చీరలను అరికట్టాలని వాటిని దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. నిలువ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు ప్రభుత్వం చేనేత చీరలను పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో మాస్టర్ వీవర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు, కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు దాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, డీసీసీబీ డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్ , కౌన్సిలర్ రాధిక శ్రీనివాసులు, జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి, కందగట్ల భావనాబుషి, ఉభయ కమిటీ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, కర్నాటి శ్రీనివాసులు, పులిపాటి ప్రసన్న, రావిరాల శ్రీను, చెరిపల్లి కష్ణ, చెరుపల్లి అంజయ్య, చిట్టిప్రోలు వెంకటేశం, దుస్స గణేష్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలి

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి



చంద్రగిరి విల్లాస్‌లో మొక్కలు నాటుతున్న డీఎస్పీ

నల్లగొండ రూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ 8 మొక్కలు నాటి పెంచాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని చంద్రగిరి విల్లాస్‌లో క్లీన్‌హోంగ్రీన్ హోం ఆర్గనైజర్ ఆదిమల్ల మణిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. లయన్స్‌క్లబ్ నల్లగొండ కమిటీ ఆధ్వర్యంలో 300 మొక్కల పెంపకానికి బాధ్యతలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేఖర్‌రెడ్డి, ఎస్ఐ శివకుమార్, బాల్‌రెడ్డి, పిచ్చయ్య, శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, రమణరావు, సత్యనారాయణ, నర్సింహాచార్యులు, కవిత, సైదాచారి, వీరేశం, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించం

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే ఉపేక్షించమని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేయడంతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. పట్టుబడిన 50 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీలో సీఐలు రాజశేఖర్‌రెడ్డి, డానియల్, ఎస్ఐలు సందీప్‌రెడ్డి, రాజు, శ్రీను పాల్గొన్నారు.

మంత్రి కోమటిరెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకన్నగౌడ్

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గండిచెర్వు వెంకన్న గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. వెంకట్‌రెడ్డికి హరీష్‌రావు క్షమాపణ చెప్పకపోతే ఆయన్ను తిరగనీయమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి శంకర్, పుట్ట రాకేష్ ముదిరాజ్, నకిరేకంటి అజయ్, దేవేందర్,సాయిరామ్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ నేతగాని కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ గడుసు శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. వెంకట్‌రెడ్డి చేసిన సేవ కార్యక్రమాలు హరీష్‌రావు ఏ ఒక్కటి కూడా చేయలేదని చెప్పారు.

ఎస్సీ హాస్టల్‌ను అద్దె భవనంలోకి మార్చాలి

మునుగోడు: కూలేందుకు సిద్ధంగా ఉన్న ఎస్సీ బాలుర హాస్టల్‌ని వెంటనే అద్దె భవనంలోకి మార్చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ సంఘం నాయకులతో కలసి మునుగోడులోని ఎస్సీ బాలుర హాస్టల్‌తో పాటు బీసీ బాలుర హాస్టల్‌ని సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె భవనంలో కొనసాగిస్తున్న బీసీ బాలుర హాస్టల్‌లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గొపగోని ఉదయ్, అనిల్, కార్తీక్, మహేష్ ఉన్నారు.

విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి



కట్టంగూరు : ఎస్సీ హాస్టల్‌లో నీటి ట్యాంకును పరిశీలిస్తున్న కేవీపీఎస్ నాయకులు

కట్టంగూర్ : హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఎస్సీ హాస్టల్ అధ్యయన యాత్రలో భాగంగా మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఆదివారం ఆ సంఘం నాయకులు సర్వే నిర్వహించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అద్దె భవనంలో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంటిపాక కృష్ణ, బొల్లు రవీంద్రకుమార్, రామస్వామి ఉన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నార్కట్‌పల్లి: హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు దండు రవి అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని బివెల్లంలలోని ఎస్సీ బాలికల హాస్టల్, నార్కట్‌పల్లిలోని బీసీ బాలుర హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మర్రిగూడ: సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కొండూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతుంది కేవలం సీపీఐ మాత్రమేనన్నారు. సమావేశంలో బూడిద సురేష్ ఆకుల రఘుమయ్య, చల్లం పాండురంగారావు, ఎరుకల నిరంజన్, ఈద పెద్దమారయ్య, వడ్డెమాన్ వెంకట్, బడేటి పెద్దయ్య,వెంకట్రామ్, జర్పుల రామరాజు వెంకటయ్య, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

పెరిక కులస్తుల ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

నల్లగొండ టూటౌన్: పెరిక కులస్తులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం నల్లగొండలోని పెరికకుల కార్యాలయ భవనంలో కుల సంఘం అధ్యక్షుడు ముత్తినేని శ్యాం సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పెరిక కులానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం ముత్తినేని వీరయ్య, జూకూరి రమేష్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వలిశెట్టి సత్యనారాయణ, కోట మల్లికార్జున రావు, అంగిరేకుల నాగార్జున, దాసరి మల్లేశం, వీర రాఘవులు, నెమ్మని కాంతారావు, సముద్రాల నారాయణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

చిట్యాల: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ కోరారు. చిట్యాలలో ఆదివారం సీఐటీయూ గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్స్‌కు వేతానాల చెల్లింపుల్లో మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఖజానా నుంచి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ అధ్యక్షురాలు మంకాల బాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు సిరిపంగి యాదయ్య, నందిపాటి గణేష్, యాదమ్మ, లక్ష్మీ, నర్సింహ, లక్ష్మయ్య, రాములు, లింగస్వామి, సరిత, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిట్ట నగేష్

బీజేపీ మద్దతుదారులను గెలిపించాలి

నాంపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మద్దతుదారులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నర్సింహ కోరారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సమావేశంలోమండల అధ్యక్షుడు దాచపల్లి నర్సింహ, మంటిపల్లి శ్రీశైలం, శంకర్‌నాయక్, నాంపల్లి సతీష్, కాంతారెడ్డి, హరికుమార్, గౌరు వెంకటయ్య, శ్రైలెం, లింగస్వామి, సైదులు పాల్గొన్నారు.

గోరింటాకు ఉత్సవం



గోరింటాకు ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

నకిరేకల్ : ఆషాఢ మాసం సందర్భంగా నకిరేకల్‌లోని డాక్టర్స్ కాలనీలో ఆదివారం మహిళలు గోరింటాకు ఉత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో వీరవెల్లి రాగా కవితా, దోనపాటి వనజ, గుండా స్రవంతి, బ్రహ్మదేవర స్వప్న, శ్రీకాకోళ్ల హైమావతి, వీర్లపాటి విజయమ్మ, రాచకోండ పద్మ, మంజుల శైలజ తదితరులు పాల్గొన్నారు.